నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | HYDERABAD | పేజీలు : 16 PAGES



**హ్యాట్రిక్ పక్కా** ▸ తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతున్న గొట్టిముక్కల వెంగళరావు. చిత్రంలో మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్



బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా తన కూతురుతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పూలబొకే అందిస్తున్న పీజేఆర్ వారసుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

- పేదల బతుకుల్లో వెలుగులే లక్ష్యం
- బస్తీల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, తాగునీటి వసతి
- బీఆర్‌ఎస్ జోష్‌కు పీజేఆర్ చరిష్మా తోడు
- బస్తీల్లో ఎగురుతున్న గులాబీ రెప రెపలు
- మట్టి మనిషి చరిత్ర కనుమరుగుకు కాంగ్రెస్ కుట్ర
- విష్ణు చేరికతో కారెక్కుతున్న పీజేఆర్ అభిమానులు

**పీజేఆర్.. కేసీఆర్..** పరిచయం అక్కర్లేని పేర్లు. పార్టీలు వేరైనా.. మనసంతా పేదలపైనే. ఆలోచనలన్నీ గరీబోళ్ల బతుకులపైనే.. ఆనాడు బస్తీ ప్రజల స్థలాల కోసం పీజే ఆర్ కొట్లాడితే.. అవే బస్తీల్లో నేడు కేసీఆర్ డబుల్ ఇండ్లు, తాగునీటి వసతి, మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రజల గుండెల్లో ఉన్న మట్టి మనిషి పీజేఆర్ చరిత్ర కనుమరుగుకు కాంగ్రెస్ కుట్ర చేస్తే.. ఆయన వారసుడు విష్ణువర్ధన్‌రెడ్డిని చేరదీసి సీఎం కేసీఆర్ పేదలకు భరోసానిచ్చారు. పీజేఆర్ ఆశయాలన్నీ బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, విష్ణుకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ జోష్‌కు పీజేఆర్ చరిష్మా కూడా తోడు కావడంతో బస్తీల్లో గులాబీ జెండా రెపరెపలాడుతున్నది. గ్రేటర్‌లోని పీజేఆర్ అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులందరూ కారెక్కేందుకు క్యూ కడుతున్నారు. తమను అక్కున చేర్చుకున్న కేసీఆర్‌కు బీఆర్‌ఎస్‌ను గెలిపించి రుణం తీర్చుకుంటామని పీజేఆర్ అభిమానులు ప్రతిన బూనారు.

**- సిటీబ్యూరో/బంజారాహిల్స్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)**



# గరీబోళ్ల గుండెల్లో..

## నాడు పీజేఆర్.. నేడు కేసీఆర్



**నగరం నలుమూలలా.. మెట్రో**

- ఔటర్ చుట్టూ మెట్రో మార్గం
- 415 కి.మీ మెట్రో రూట్ నిర్మాణమే లక్ష్యం
- రూ.69 వేల కోట్ల అంచనాతో మొదలైన పనులు
- ఢిల్లీ తర్వాత నగరంలోనే అతి పెద్ద మెట్రో నెట్‌వర్క్

– సెంటర్ స్ప్రెడ్‌లో..

# ఖబర్దార్ రేవంత్

### భగ్గుమన్న ఓయూ విద్యార్థి లోకం

**రేవంత్ నోట దురహంకార వ్యాఖ్యలు.. బహిరంగ క్షమాపణలకు డిమాండ్**



**ఓయూలో ఉండేది పెయింటర్లు కాదు.. టాపర్లు**



**ఉస్మానియా** యూనివర్సిటీలో ఉండేది రేవంత్‌రెడ్డి వంటి పెయింటర్లు కాదు. వర్సిటీలో ఉండేది అకడమిక్ టాప్ ర్యాంకర్లు. తక్షణమే రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి. విద్యార్థి, నిరుద్యోగ యువకులపప్పై కాంగ్రెస్ పార్టీ వైఖరి రేవంత్ వ్యాఖ్యలతో మరోసారి తేటతెల్లమైంది. బీర్లు, బిర్యానీలకు విద్యార్థులు ఆశపడి, అవి అరిగేవరకు నోటికొచ్చింది అరుస్తారని అనడం ఆయన అవివేకానికి నిదర్శనం. ఇదే ఓయూ వేదికగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక సామాజిక ఉద్యమాలు జరిగిన విషయం ఒకసారి రేవంత్ గుర్తు తెచ్చుకోవాలి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో విద్యార్థి ఉద్యమకారులకు మొండిచెయ్యి చూపి వారిని అవమానించారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు.

**-డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్, ఓయూ జేఏసీ నేత**



**కారుదే జోరు** ▸ బౌద్ధనగర్ డివిజన్‌లో బుధవారం ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు